W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



25-3-2026 వరంగల్



## పన్ను వసూళ్లలో వేగం పెంచండి

గ్రేటర్ వరంగల్ నగరంలో పన్ను వసూళ్లలో వేగం పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. మంగళవారం నగర పరిధిలోని 54వ డివిజన్ పరిధి కే యు సి రోడ్ సమీపంలో కలెక్టర్/ కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి పన్ను వసూళ్ల తీరును పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.

03



## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్‌ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మంత్రిని కోరారు. ఈ మేరకు హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో తొర్రూరు, పాలకుర్తి, కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లతో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

02




## అవగాహనతోనే క్షయ నిర్మూలన

క్షయవ్యాధిపై ప్రజల్లో విస్తృతంగా అవగా హన కల్పించి క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా "ఎస్.. వీ కెన్ ఎండ్ టీబి" అనే థీమ్‌తో జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.

02

## రూ.75.95 కోట్లు జమ

# రైతుల ఖాతాల్లోకి భరోసా

### తొలి విడతలో 1,55,169 మంది రైతులకు లబ్ధి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



రైతుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతు భరోసా వంటి పథకాలు రైతుల ఆర్థిక భద్రతకు భరోసాగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు మంచి దిగుబడులు సాధిం చాలని ఆకాంక్షించారు. రైతుల కష్టానికి గౌరవం ఇవ్వడం, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం ప్రభుత్వ ధ్యేయమని, ఇలాంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

03

- మహా వరంగల్ బ్యూరో

# అవగాహనతోనే క్షయ నిర్మూలన

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద







**మహా వరంగల్ బ్యూరో:** క్షయవ్యాధిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా "ఎస్.. వీ కెన్ ఎండ్ టీబీ" అనే థీమ్‌తో జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్షయ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచుతూ, సమగ్రంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సికేఎం కాలేజ్ జంక్షన్ నుంచి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దేశాయిపేట వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి కావడంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, అందుకే లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అవసరమైన వారికి పరీక్షలు చేసి చికిత్సలు అందించాలని అధికారులను ఆదేశించారు. క్షయ రోగులకు పోషణ అభియాన్ కింద అందాల్సిన ఆర్థిక సహాయాన్ని సమయానికి అందించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లాలో 1263 క్షయ కేసులు నమోదయ్యాయని, ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 298 కేసులు నమోదైనట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెరగడం వల్ల వ్యాధి తగ్గుముఖం పడుతోందని, ఇదే విధంగా కృషి చేస్తే జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చవచ్చని అన్నారు. క్షయ రోగులకు సమయానికి మందులు, అవసరమైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు కావేటి కవిత, రాజు బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, డాక్టర్ బి. సాంబశివరావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, డాక్టర్ అరుణ్ జోషి, డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, క్షయ నియంత్రణ సిబ్బంది, జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేందర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మేధా నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

## మంత్రిని కోరిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు మహా:** నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్‌ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మంత్రిని కోరారు. ఈ మేరకు హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో తొర్రూరు, పాలకుర్తి, కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లతో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి,విజ్ఞప్తులతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్లలో సరైన మౌలిక వసతుల లేమి, నిల్వ సదుపాయాల కొరత, రైతులు పంటలను అమ్ముకునే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తొర్రూరు, కొడకండ్ల, పాలకుర్తి ప్రాంతాల్లోని వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, మార్కెట్ల అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌లు అనుమాండ్ల తిరుపతి రెడ్డి,నల్ల అండాలు,లావుడియా మంజుల భాస్కర్,వైస్ చైర్మన్ లు బట్టు నాయక్, మల్లారెడ్డి, సాయి కృష్ణ లు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

**తొర్రూర్ మహా:** నెల్లికుదురు మండలం రోడ్డు భద్రత పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి వుండాలని ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. మంగళవారం మండలంలోని నర్సింహుల గూడెం గ్రామంలో ఆగ్రామ సర్పంచ్ గొడుగు జ్యోతి రామకృష్ణ, ఎంపీటీసీ కృష్ణ తో కలిసి గ్రామస్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. అదేవిదంగా రామన్నగూడెం, కాచికల్ గ్రామాలలో కూడా హెల్మెట్ లేకుండా గ్రామంలోకి ఎంట్రీ లేదంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు గాంజ, గుట్కాలు, సిగరెట్, పొగాకు సంబంధిత పదార్థాలకు బానిసలుగా కావద్దొన్నారు.గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. కార్యక్రమాలలో గ్రామ పాలక వర్గాలు పోలీసులు, గ్రామస్తులు, సిబ్బంది, తదితరులు పాసల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
25-3-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# శ్రీరామనవమి ఉత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**తొర్రూరు మహా:** తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాల కరపత్రాన్ని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పాటిమీద ఉన్న శ్రీ సీతారామ మందిరం వద్ద తాను నిర్వహించే శ్రీ సీతారా మ కళ్యాణ వసంత నవరాత్ర త్రయహ్నిక మహోత్సవాలు బుధవారం , గురువారం, శుక్రవారం మూడు రోజులు నిర్వహించనున్నామని, తెలిపారు. 25 బుధవారం ఉదయం ముత్తైదువు లచే పసుపు కొట్టే కార్యక్రమం అనంతరం విశ్వక్సేన పూజ కలశస్థాపన సాయంత్రం సౌందర్యలహరి సమూహం తొర్రూరు వారిచే సౌందర్యల హరి పారాయణం అనంతరం విష్ణు సహస్రనామ పారాయ ణం ,గురువారం ఉదయం స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు కలుపుట మధ్యాహ్న సాయంత్రం పూజ తోపాటు వికాసతరంగిణి తొర్రూరు వారిచే విష్ణు సహస్రనామం పారాయణం, అనంతరం సుందర సత్సంగ్ వారిచే భజన, ఏర్పాటు చేశామని తెలిపారు. శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలను ఘనంగా కన్నుల పండుగ నిర్వహిస్తున్నామని, శుక్రవారం ఉదయం 6 గం.కు ప్రాత: కాల పూజ ,9 గం.లకు ఎదుర్కోలు, రామ మందిరం నుండి మంగళ వాయిద్యాలతో ఉత్సవ మూర్తుల సమేతంగా బయలు దేరి 10 గం.కు శివాలయం వద్ద కార్యక్రమం అనంతరం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తున్నామని అన్నారు. కల్యాణం అనంతరం క్యూ లైన్ లో స్వామివారి అక్షింతలు తీర్థప్రసాద వితరణ సాయంత్రం హోమము పూర్ణాహుతి అనంతరం శ్రీ సీతారామచంద్రమూర్తి పరిపాల సమేతంగా పట్టణ వీధుల్లో శోభాయాత్ర ఘనంగా



నిర్వహిస్తున్నామని అన్ని వ్యాపార వర్గాల సోదరులు సభ్యులు, భక్తులు అధికంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేస్తూ, శ్రీ సీతారామచంద్ర కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ చక్రపాణి చలువాది సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి తల్లాడ హీరాధార్ ఇతర కమిటీ సభ్యులు మచ్చ లక్ష్మయ్య, గోపారపు చంద్రమౌళి, శ్రీనివాస్ రావు, ఇమ్మడి రాంబాబు , రేగూరి శ్రీనివాస్ , శ్రీధర్, చిదురాల రవి బోనగిరి వెంకన్న , చిత్రపు పురుషోత్తం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక మురళీకృష్ణ మందిరంలో తొర్రూరు పట్టణ మండల ఆర్యవైశ్య సంఘం కృష్ణ మందిరంలో ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయా సంఘాల బాధ్యులు తెలిపారు.

## రైతుల ఖాతాల్లో రూ.75.95 కోట్లు జమ

### తొలి విడతలో 1,55,169 మంది రైతులకు లబ్ధి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మహా వరంగల్ బ్యూరో:** యాసంగి పంట సాగుకు సంబంధించిన రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా, వరంగల్ జిల్లాలో తొలి విడతగా ఒక ఎకరం వరకు వ్యవసాయ భూమి కలిగిన 1,55,169 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.75,95,40,280 జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ ఆర్థిక సహాయం రైతులకు యాసంగి పంట సాగులో ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని, విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాల కోసం ఈ నిధులు ఎంతో ఉపయోగ పడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతు భరోసా వంటి పథకాలు రైతుల ఆర్థిక భద్రతకు భరోసా గా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు మంచి దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. రైతుల కష్టానికి గౌరవం ఇవ్వడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ధ్యేయమని, ఇలాంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.





## పన్ను వసూళ్లలో వేగం పెంచండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ నగరంలో పన్ను వసూళ్లలో వేగం పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. మంగళవారం నగర పరిధిలోని 54 వ డివిజన్ పరిధి కే యు సి రోడ్ సమీపంలో కలెక్టర్/ కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి పన్ను వసూళ్ల తీరును పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యక్షం గా పన్నుల వసూళ్ల విధానాన్ని పరిశీలించి సూచనలు చేస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపుకు దశ కు చేరుకుంటున్న ప్రస్తుత తరుణంలో పన్నుల లక్ష్యాన్ని చేరుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకోసం నగరం లోని ప్రతి గృహానికి వెళ్లి ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లను చేపట్టాలని అన్నారు. అనంతరం గృహ వినియోగదారుడు చెల్లించిన పన్ను సంబంధ రసీదును కలెక్టర్ చెల్లింపుదారునికి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ



నరేష్ వార్డు ఆఫీసర్ జెస్సీ ప్రియదర్శిని బిల్ కలెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక

# లాదెళ్ల రాజు మృతిపై సమగ్ర విచారణ చేయండి

## న్యాయం కోసం గీసుగొండ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లాలోని గొర్రెకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ అధ్యక్షుడు లాదెళ్ల రాజు గత ఆరు నెలల క్రితం అనుమానాస్పద మృతి చెందారు. ఈ మృతి పై అనేక అనుమానాలు ఉన్నాయని మృతి పై స్థానిక పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయా లని మంగళవారం గీసుగొండ పోలీస్ స్టేషన్ ముందు గొర్రెకుంట గ్రామస్తులు బైఠాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ముఖ్యంగా రాజు అనుమానాస్పద మృతి పై ఇంతవరకు పోలీసులు సరైన విచారణ చేయకపోవడం పై గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలలు గడుస్తున్న మృతికి గల కారణాలు చెప్పడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని నెలలు గడుస్తున్నా మృతుని యొక్క ఫోరెన్సిక్ నివేదిక రాలేదంటూ పోలీసులు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మృతుడు ల్యాదేళ్ల రాజు ఒంటి పై అనుమానాస్పద గాయాలు ఉన్న కూడా పోలీసులు హత్యగా భావించట్లేదని కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. హత్యకు గల కారణాల పై పోలీసులు సరైన విచారణ జరిపి బాధితులను శిక్షించే వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని రాజు కుటుంబీకులు తెలిపారు. ధర్నా చేపట్టిన రాజు కుటుంబీకులను గీసుగొండ పోలీసులు శాంతింప చేసి రాజు మృతి పై తప్పక న్యాయం చేస్తామని తెలపడంతో ధర్నా ను విరమించారు.






# యువత బాధ్యతా యుతంగా ప్రవర్తించాలి

## సుబేదారి సిఐ రంజిత్ కుమార్

**మహా వరంగల్ బ్యూరో:** యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని హనుమకొండ సుబేదారి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ కుమార్ అన్నారు. హన్మకొండ జిల్లా న్యూశాయంపేట జాగీర పోచంపల్లిలో తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, వరంగల్ వెస్ట్ జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇనుగాల రాధిక ఆధ్వర్యంలో 7 రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక శిబిరం మంగళవారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా నేటి యువత దేశ భవిష్యత్తు అని, వారు శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగిపోతేనే భారతదేశం సమగ్రాభివృద్ధి సాధించగలదని సిఐ రంజిత్ కుమార్ అన్నారు. అనంతరం ఎస్ ఐ వెంకన్న మాట్లాడుతూ యువత సామాజిక మాధ్యమాలను సరైన విధంగా వినియోగించుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత మాట్లాడుతూ సమాజ సేవ మన జీవన విధానంలో భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. మాలతి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఐ. రాధిక, ప్రభుత్వ హై స్కూల్ హెడ్ మాస్టర్ సరోజ, జిపీఎస్ పోచంపల్లి హెడ్ మాస్టర్ జి ఉప్పలయ్య ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




## దురంధర్-2 చిత్రాన్ని వీక్షించిన ఏవివి వాకర్లు




**మహా వరంగల్ బ్యూరో:** ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం కోసం నిత్యం నడక, వ్యాయామం చేయడం మాత్రమే కాదు వైద్య శిబిరాలు, గో పూజలు, హోమాలు, దేవ దేవుల కళ్యాణాలు, సాంప్రదాయ వేడుకలు నిర్వహిస్తూ సమాజంలో అన్ని సంఘాలకు ఆదర్శంగా నిలుస్తోంది ఏవివి వాకర్స్ అసోసియేషన్. ప్రస్తుతం మరో అడుగు ముందుకేసి గత 5 రోజుల క్రితం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తూ దేశభక్తిని చాటుతున్న దురంధర్ – 2 ఏవివి వాకర్లు చిత్రాన్ని 60 మంది వాకర్లు సమిష్టిగా వీక్షించి తమ దేశభక్తిని మూకుమ్మడిగా మరోమారు చాటుకున్నారు. వరంగల్ నగరంలోని జెమిని థియేటర్ లో మంగళవారం సాయంత్రం మొదటి షో దురంధర్ –2 తెలుగు వర్షన్ వీక్షించిన ఏవివి వాకర్లు సినిమా మధ్యలో "భారత్ మాతాకీ జై , జై భారత్.. జై హింద్!! అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దురంధర్–1.. దురంధర్–2 సినిమాలను ప్రతీ భారతీయుడు తప్పక చూడాలని, తమ కుటుంబ సభ్యులకు, పిల్లలకు చూపించాలని కోరారు. దేశం కోసం, ధర్మం కోసం సమిష్టిగా ప్రతీ ఒక్కరూ కృషి చేస్తూ ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు. భావితరాలకు మన భారతదేశ గొప్పతనాన్ని తెలియచేయాలని ఏవివి వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏవివి వాకర్స్ ప్రతినిధులు ఎం.హరిప్రసాద్, ఆర్.మనోహర్, ఎం.సుధాకర్, పి.విశ్వప్రసాద్, పి.ధనుంజయ, వేణు, పూర్ణ, బి.గోపి, జంపన్న, డి.శ్యామ్, లక్ష్మణ్, కె.రవి, నాగేశ్వర్ రావు, సంపత్, కరుణాకర్, రాజ్ కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ మృతికి సంతాపం తెలిపిన వరంగల్ సీపీ

## రూ. 30 వేల ఆర్థిక సాయం అంత చేత

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ సబ్ డివిజన్ పరిధిలోని ఇంతజార్గంజ్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మంచాల సురేష్ అనారోగ్య కారణాలతో మంగళవారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సురేష్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంతేకాకుండా దహన సంస్కరణల నిమిత్తం 30 వేల రూపాయలను సురేష్ కుటుంబ సభ్యులకు అందజేయమని పంపించగా, వరంగల్ సబ్ డివిజన్ ఏఎస్పి శుభం ప్రకాష్ నేతృత్వంలో ఎస్ హెచ్ ఓ ఎంఏ షుకూర్ ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బంది తో కలిసి హెడ్ కానిస్టేబుల్ సురేష్ కుటుంబ సభ్యులకు 30 వేల రూపాయలను అందజేసి సురేష్ హృదయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.






# జన గణనలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ మహా:** జన గణన చేయడంలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం వరంగల్ ఎంజీఎం సర్కిల్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాలలో మే నెలలో చేపట్టనున్న జన గణన కార్యక్రమానికి సెన్సస్ చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మే నెల 11 నుండి జనగణన ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో జనగణన పూర్తి చేసేందుకు అదనంగా టెక్నికల్ అసిస్టెంట్లను పిలిచామని తెలిపారు. జన గణనకు సంబంధించిన అంశాల పట్ల మూడు రోజులపాటు అవగాహన కల్పించి తుది పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. పరీక్ష ఆధారంగా ఎంపిక చేసిన వారిని మండలాలకు కేటాయిస్తామన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో జన గణనకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. సిఎంఎస్ఎస్ పోర్టల్ లో జన గణనకు సంబంధించిన వివరాలను ఎలా నమోదు చేయాలి, తదితర అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. జన గణనకు సంబంధించిన అన్ని అంశాల పట్ల క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో అందించే మెటీరియల్ ను పరిశీలించాలన్నారు. జనగణన నవీకరణ( అప్డేషన్ ) జాగ్రత్తగా చేయాలన్నారు. ఈ సందర్భంగా జనగణన జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు, హనుమకొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఎస్ ఓ రాం దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# బాలల భద్రతపై అవగాహన కార్యక్రమం

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి.. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**మహా వరంగల్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా విద్య మరియు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పర్వతగిరిలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ పాఠశాలలో మంగళవారం బాలల భద్రత , సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లలు సైబర్ మాధ్యమాలను విస్తృతంగా వినియోగిస్తున్నందున వాటి వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని తెలిపారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించాలని అన్నారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకుండా ఉండటం, అపరిచితులతో ఆన్‌లైన్ సంభాషణలు నివారించడం వంటి జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు సూచించారు. అంతకు ముందు, పర్వతగిరిలోని పీఎంసీ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కిచెన్, స్టోర్ రూమ్ తదితరాలను పరిశీలించి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీబీసీడీవో పుష్పలత, డీఎస్సీడీవో భాగ్యలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నారాయణ, బీఎండబ్ల్యూ ఓ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి అకౌంట్స్ అధికారి శివలింగం ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు మహేందర్ మాధవి లత జే ఏ ఓ సరిత తదితరులు పాల్గొన్నారు.

